క్లుప్తంగా

అన్యాయం చేస్తే ఊరుకోం

మదనపల్లె : వాల్మీకులకు అన్యాయం జరుగుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని, ఇలాగే కొనసాగితే చూస్తూ ఊరుకోమని, ఉద్యమాలు చేస్తామని వాల్మీకి మహాసేన నాయకుడు ముత్తరాశి హరికృష్ణ హెచ్చరించారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వాల్మీకులు కొన్ని ప్రాంతాల్లో ఎస్టీలుగా, బీసీలుగా గుర్తింపు పొందుతున్నారన్నారు. బీసీలుగా గుర్తింపు పొందుతున్న చోట వాల్మీకులు రిజర్వేషన్ ఫలాలు పొందలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకి మహాసేన రాష్ట్రనాయకుడు విజయ్‌కుమార్, నాయకులు ముత్తరాశి రవి, శ్రీను, మునుస్వామి, బంగారుశంకర పాల్గొన్నారు.

శాస్త్రవేత్త రామచంద్రారెడ్డి మృతి



డాక్టర్ జోగిరెడ్డి రామచంద్రారెడ్డి (ఫైల్)

మదనపల్లె : పట్టణానికి చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ జోగిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం మృతి చెందారు. వేరుశనగలో అధిక దిగుబడిని ఇచ్చే రకాల రూపకల్పనకు జోగిరెడ్డి రామచంద్రారెడ్డి ఎనలేని కృషి చేశారు. కదిరి, తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రాల్లో వేరుశనగ పంటలో వివిధ పరిస్థితులకు అనువైన రకాల అభివృద్ధికి విశేష సేవలందించారు. ఈయన కృషికి నిదర్శనంగా కదిరి పరిశోధనా స్థానం నుంచి కదిరి 1,2,3,4,5,6 రకాలు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి తిరుపతి-2,3,4, నారాయణి, కాళహస్తి రకాలు విడుదలయ్యాయి. వీటిల్లో కదిరి-6, నారాయణి విత్తన రకాలు రైతుల విశేష ఆదరణ పొందాయి. స్థానికంగా రైతులు వీటిని సాగుచేసేందుకు ఆసక్తి కనపరచడం విశేషం. వ్యవసాయ శాస్త్రవేత్తగా విశేష సేవలందించిన డాక్టర్.జోగిరెడ్డి రామచంద్రారెడ్డి 2000వ సంవత్సరంలో కదిరి పరిశోధనాస్థానం ప్రధానశాస్త్రవేత్తగా పదవీవిరమణ చేశారు.

వృద్ధ దంపతులకు సాయం

మదనపల్లె సిటీ: మదనపల్లె పరిసర ప్రాంతాల్లో యాచన చేస్తూ జీవిస్తున్న ఓ వృద్ధదంపతులకు శుక్రవారం హెల్పింగ్‌మైండ్స్ సంస్థ నిర్వాహకులు వేయింగ్ మిషన్, దుస్తులు అందజేశారు. వృద్ధ దంపతులు పడుతున్న బాధను చూసి ఆదుకోవాలని నిర్వాహకులు అబూబకర్‌సిద్దిక్ తెలిపారు.

అమ్మవార్లకు అందాలు అద్దుతూ...!

● దసరాలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు ● అర్చకులు ఫణికుమార్‌శర్మ ఘనత

మదనపల్లె సిటీ: దేవుడి ఉత్సవం కానీ, ఊరేగింపు గానీ కన్నుల పండువగా జరగాలంటే ఉత్సవ మూర్తుల అలంకరణకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. పట్టువస్త్రాలు, కిరీటాలు, అభరణాలు, పుష్ప మాలికలతో చేసే అలంకారం వల్లనే దేవతామూర్తుల సౌందర్యం ద్విగుణీకృతమవుతుంది. అయితే ఈ అలంకరణ అందరికీ సాధ్యం కాదు. దేవస్థానాల్లో పూజలు చేసే ఆగమం ప్రకారమే ఈ అలంకరణ చేయాల్సి ఉంటుంది. ఈ విధంగా దేవతామూర్తులను అందంగా అలంకరించడంలో సిద్ధహస్తుడు మదనపల్లె పట్టణం శ్రీ సోమేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు ఆలూరి ఫణికుమార్ శర్మ. ప్రతి ఏడాది నిర్వహించే దసరా ఉత్సవాలకు శ్రీ లలిత త్రిపుర సుందరిదేవి అమ్మవార్ల అలంకరణలు విభిన్న రూపాల్లో పది రోజుల పాటు చేస్తారు. కొత్త తరహాలు అలంకరణలు చేస్తున్నారు.

అలంకరణలో దిట్ట

దసరా ఉత్సవాల్లో అమ్మవారికి మొదటి రోజు నుంచి పది రోజుల పాటు వివిధ రకాల అలంకరణలతో



అలంకరణతో అందంగా తీర్చిదిద్దిన లలితత్రిపురసుందరి అమ్మవారు

భక్తులను ఆకట్టుకుంటున్నారు. దీంతో పాటు శ్రావణ శుక్రవారాలు, కార్తీకమాసం, శివరాత్రి రోజు గిరిజా కళ్యాణం, సత్యనారాయణస్వామి కల్యాణోత్సవాలకు ప్రత్యేక అలంకరణలు చేస్తున్నారు.

అలంకరణకు 5 గంటలు

దసరా ఉత్సవాల్లో అమ్మవారి ప్రత్యేక అలంకరణలకు సుమారు అయిదు గంటలు పడుతుంది. ఇందు కోసం అమ్మవారి అలంకణ వస్తువులు కుంభకోణం, బెంగుళూరు ప్రాంతాలకు నుంచి హస్తపాదాలు, ఆయుధాలతో పాటు అలంకరణ వస్తువులు ఇతర సామగ్రి తెచ్చుకుంటారు.

తృప్తిగా ఉంది



దేవతామూర్తులు అలంకరణ గత 16 సంవత్సరాలుగా చేస్తున్నాను. సోమేశ్వరస్వామి ఆలయంలో ప్రధాన అర్చకునిగా పని చూస్తూనే ఈ అలంకరణలు చేస్తున్నారు. నా తండ్రి చంద్రశేఖర్‌శర్మ నుంచి ఈ విద్య నేర్చుకున్నా. చాలా ఖరీదైన అభరణాలు అమ్మవారి అలంకరణలకు వాడతాం. చాలా నియమనిష్టలతో చేసే ఈ పనిలో చాలా తృప్తిగా ఉంది.

–ఫణికుమార్‌శర్మ, ప్రధాన అర్చకులు, సోమేశ్వరస్వామి ఆలయం, మదనపల్లె

మహిషాసురమర్దిని.. రమ్యకపర్దిని శైలసుతే

శరన్నవరాత్రి మహోత్సవాల్లో తొమ్మిదో రోజున శుక్రవారం శ్రీ మహిషాసురమర్దనిగా వివిధ ఆలయాల్లో అమ్మవార్లు దర్శనమిచ్చారు. అమ్మవారి తొమ్మిది అవతారాల్లో మహిషాసురమర్దనిని మహోగ్రరూపంగా భావిస్తారు. మహిషాసురమర్దని ఆరాధన వల్ల భయాలన్నీ తొలగిపోతాయనీ, సకల దోషాలు నివృత్తి అవుతాయనీ, శత్రువులపైనా, సర్వకార్యాల్లోనూ విజయం సిద్ధిస్తుందనీ భక్తుల విశ్వాసం.



మదనపల్లె సిటీ: రాజరాజేశ్వరి అలంకారంలో వాసవీమాత



వాల్మీకిపురం: మహిషాసురమర్దినిగా దర్శనమిస్తున్న సత్యమ్మ



తంబళ్లపల్లె: మహిషాసురమర్దిని అలంకారంలో అమ్మవారు

మానవ అక్రమ రవాణా అరికట్టాలి

మదనపల్లె సిటీ: మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు అందరూ కృషి చేయాలని గ్రామ జ్యోతి సొసైటీ అధ్యక్షురాలు సుభద్ర అన్నారు. శుక్రవారం స్థానిక అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో మానవ అక్రమ రవాణాపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించేందుకు ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న ఘటనలపై అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రేమ, సినిమా అవకాశాల పేరుతో అక్రమ రవాణాను అరికట్టే దిశగా అవగాహన కల్పించాలన్నారు. ఫోర్డు డైరెక్టర్ లలితమ్మ, వెలుగు సెక్రటరీ ఉదయమోహన్‌రెడ్డి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



తపాలా సేవలు సద్వినియోగం చేసుకోండి

పీలేరు రూరల్ : తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి తపాలా శాఖ ఎస్‌ఎస్‌పీ ఎన్. నరసప్ప సూచించారు. శుక్రవారం పీలేరు పోస్టాఫీసు కార్యాలయంలో జాతీయ తపాలా వారోత్సవాలు ముగింపు సందర్భంగా తపాలా శాఖ అందిస్తున్న సేవలపై అధికారులకు వివరించారు. తిరుపతి డివిజన్‌లో తిరుపతి, చంద్రగిరిలో రెండు ఏటీఎంలు ఉన్నాయన్నారు. జాతీయ తపాలా వారోత్సవాల్లో భాగంగా 4,660 సేవింగ్ ఖాతాలకు గానూ 400 ఖాతాలు నమోదు చేశామని తెలిపారు.

సనాతన ధర్మాన్ని పాటిస్తాం

వాల్మీకిపురం: సనాతన ధర్మాన్ని పాటిస్తూ పేద ప్రజల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ముందుకెళ్తామని వాల్మీకిపురం భజరంగ్‌దల్ యూత్ సభ్యులు తెలిపారు. స్థానిక చౌడేశ్వరిదేవి వృద్ధాశ్రమంలో శుక్రవారం అన్నదానం చేశారు.

శ్రీకృష్ణ బృందావనం ట్రస్ట్ ఏర్పాటు

పీలేరురూరల్ : పీలేరులో శ్రీకృష్ణ బృందావనం ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ బీసీ పురుషోత్తం రెడ్డి తెలిపారు. ట్రస్ట్ అధ్యక్షుడిగా జె. అరవింద బాబు, ఉపాధ్యక్షులుగా ఎం. మధుసూదన్‌రెడ్డి, సి. రామమూర్తి, ప్రధాన కార్యదర్శిగా ఎ. సిద్దయ్య, సహాయ కార్యదర్శిగా జి.ఆర్. పురుషోత్తం, ఎస్. రాజగోపాల్, కోశాధికారిగా పి.ఎస్. మల్లికార్జునగుప్తాతో పాటు 34 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.









ఆడ బిడ్డ రక్షణ అందరి బాధ్యత

పీలేరు : ఆడ బిడ్డ రక్షణ అందరి బాధ్యత అని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అన్నారు. శుక్రవారం తలపుల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికపై వివక్షత కుటుంబ అభివృద్ధికి అవరోధమని తెలిపారు. బాలికల హక్కుల్లో భాగంగా విద్య, పోషణ, ఆరోగ్య పట్ల లింగ వివక్షత లేని శ్రద్ధ కుటుంబంలోని తల్లిదండ్రుల నుంచే మొదలు కావాలన్నారు. అప్పుడే ఆడ బిడ్డ అన్ని రంగాల్లో అభివృద్ధికి కారణమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం నాగవేణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దమండ్యం: మండలంలోని బండ్రేవు, పడమటి హరిజనవాడ, మండ్యం హరిజనవాడ, రామానాయక్ తండాల్లో శుక్రవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్ ఆవుల నరసింహులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లెలో ప్రజలతో సమావేశం నిర్వహించి బాలికల చదువుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE [SENIOR DIVISION] MADANAPALLE

O.S. No. 35 Of 2023

Plaintiff : **Nimmanapalle Viswanatha Reddy**

Defendants: **S. Hasmath and others**

SUIT SUMMONS TO 1st DEFENDANT

D.1] S. Hasmath,
W/o. Late S. Hydervali,
aged about 65 years, residing at D.No. 10-26-2, Khaja Khan Street, B. Kothakota, Annamayya District.

Please take notice that the Plaintiff has filed the above suit against you and your children for recovery of amount due under suit mortgage deed and the above suit is posted to 14.10.2024 for your appearance. You should attend before the Honourable Court on **14.10.2024 at about 10.30 A.M** in person or through Advocate failing which necessary orders will be passed by the Honourable Court.

// By order of the Court //

KANCHI MANJUNATHA REDDY,
Advocate
K.M.R Complex, Ground Floor
Bengaluru Road, Madanapalle.

దసరా సంబరం

మదనపల్లె సిటీ: మదనపల్లెలో దసరా సందడి నెలకొంది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగ జరుపుకుంటారు. శరన్నవరాత్రులను పురస్కరించుకుని జగన్మాత రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం విజయదశమి పురస్కరించుకుని అమ్మవారి ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.

కొనుగోలుదారులతో కిటకిట

దసరా పండుగ వేళ శుక్రవారం ఉదయం నుంచి మదనపల్లె పట్టణంలో బెంగుళూరు, చిత్తూరు బస్టాండు, నీరుగట్టువారిపల్లె, ఎన్టీఆర్ సర్కిల్, నిమ్మనపలె క్రాస్ ప్రాంతాల్లోని దుకాణాలు కిటకిటలాడాయి. పూజాసామగ్రి, దుస్తులు, కిరాణా తదితర సరుకుల కొనుగోళ్లు ఊపందుకున్నాయి.

మహారాజశ్రీ మదనపల్లె అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, మదనపల్లె
O.E.P.No: 14 of 2017
O.S.No.268 of 2016

ఎ.ఆర్. తులసిక్రిష్ణ ....డిక్రీ హోల్డర్
Vs
M.తులసి ..... జడ్జిమెంట్ డెటార్

బహిరంగవేలము నోటీసు

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియచేయడమేమనగా పై తెలిపిన ఈ.పి. నందు డిక్రీ హోల్డర్ ఎ.ఆర్.తులసిక్రిష్ణ గారికి రావలసిన బాకీ వసూలు నిమిత్తము క్రింద కనిన జడ్జిమెంట్ డెటార్ M.తులసి గారికి సంబంధబడిన స్థిరాస్తిని వేలమునకు తెచ్చియున్నారు. వేలము నందు పాల్గొనదలచిన వారు పై కోర్టు నందు 28.10.2024వ తేది ఉదయం 10.30 గంటలకు హాజరై వేలము షరత్తులకు లోబడి పాడుకొనవచ్చును.

షెడ్యూలు

అన్నమయ్యజిల్లా (పూర్వం చిత్తూరు జిల్లా), మదనపల్లె సబ్ జిల్లా మదనపల్లె మునిసిపాలిటీ- మదనపల్లె టౌన్, బి.కె.పల్లె గ్రామము, నీరుగట్టువారిపల్లె, సర్వే నెం:118/8లో గల డోర్ నెం:3-125, 3-125-1,3-125-2 గల ఇండ్లు **చెక్కుబంది** : తూర్పు-పాపన్న వారుసుల ఇల్లు, పడమర : రోడ్డు, దక్షిణము : నీరుగట్టు పుల్లా రెడ్డి మరియు ఇతరుల జమీను ఉత్తరము : ఇతరుల ఇల్లు, పై హద్దులకు లోబడి 79.09చదరపు గజములు లేక 461 చదరపు అడుగుల విస్తీర్ణము నందు గల ఆర్.సి.సి. మోల్డింగ్ మిద్దె, ఇందుకు అమర్చబడిన తలుపులు ద్వార బంధేములు, కిటికీలు, విద్యుత్ పరికములతో సహా.

పై షెడ్యూలు ఆస్థికి సంబంధించి మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ గారి ఆఫీసు నుండి ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్‌ను 01.01.2010 నుండి 07.02.2021 వ తేదివరకు తీసికొని కోర్టువారికి సమర్పించడమైనది. సదరు ఈ.పి. ప్రకారము షెడ్యూలు దాఖలా ఆస్తిని జడ్జిమెంట్ డెటార్ M.తులసి 26.11.2013వ తేదిన పాలగిరి హాఫీజ అను ఆమెకు రూ.3,50,000.00లకు రిజిస్టర్ ఆయకము వుంచినది. కావున ఈ వేలము సదరు ఆయకమునకు లోబడి వేయుదురు.కావున ఇష్టపూర్వకమైన వేలందార్లు సదరు వేలము నందు పాల్గొనవలసినదిగా మనవి.

డిక్రీ హోల్డర్ మతింపు : రూ.10,000,00.00
అమీనా మతింపు : రూ.11,000,00.00
Test Value: రూ.13,50,000.00

గంగారపు ప్రేమనాథ్, అడ్వకేట్ ,సొసైటీకాలనీ
మదనపల్లె సెల్ : 9030349471

నివాళి

వాల్మీకిపురం: మండలంలోని విఠలంకు చెందిన విశ్రాంత ప్రొఫెసర్ కె.రామచంద్రారెడ్డి గురువారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి శుక్రవారం విఠలంకు చేరుకొని రామచంద్రారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు అమరనాథ రెడ్డి, శ్రీనాథ రెడ్డిలను పరామర్శించి, ప్రగాఢసానుభూతి తెలిపారు.

బదులు బహిరంగ ప్రకటన

10-10-2024వ తేదీన ఈనాడు దినపత్రిక నందు మార్పూరి శ్రీనివాసులు గారి కుమారుదు అయిన మార్పూరి శ్రీరాం గారి తరపున శ్రీ డి మురళీక్రిష్ణ న్యాయవాది ద్వారా యిచ్చిన బహిరంగ ప్రకటనకు నా కక్షి కర్త అయిన అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలం, మదనపల్లి పోస్టు మరియు టౌను బండమీదకమ్మపల్లి గ్రామం నీరుగట్టువారిపల్లి రామిరెడ్డి లే అవుట్ మార్కెట్ యార్డు సమీపములో డోరు నెం. 3-146-3-డి-9 రులో కాపురం వుండు కోనేటి వెంకటరమణ గారి కుమార్తె కోనేటి సులోచన తరపున యివ్వబడిన బదులు బహిరంగ ప్రకటన ఏమనగా!

షెద్యూలు దాఖలా ఆస్తి మార్పూరి క్రిష్ణమూర్తిగారికి చెంది, అతని పేరు రెవెన్యూ వారు ఖాతా నెం.127 రు నమోదు కాబడి అతని అనంతరం అతని కుమారుడైన మార్పూరి వెంకటేశులునకు హక్కు కలిగి 03-02-2023వ తేదీన సదరు మార్పూరి వెంకటేశులు రూ.2,78,71,000/-లు అక్షరాలా రెండు కోట్ల డెభై ఎనిమిది లక్షల డెభై ఒక్క వేలు రూపాయలు నా కక్షి కర్త నుండి తీసుకొని, షెడ్యూలు దాఖలా ఆస్తి మరియు ఇతర ఆస్తులు నా కక్షి కర్త పేరిట పులివెందల సబ్ రిజిష్టారి వారి ఆఫీసు నందు విక్రయ దస్తావేజు డాక్యుమెంటు నెం. 725/2023 రుగా రిజిష్టరు చేయించి, షెడ్యూలు దాఖలా ఆస్తి మరియు ఇతర ఆస్తులు నా కక్షి కర్తకు స్వాధీన పరచి యున్నాడు. నా కక్షి కర్త షెడ్యూలు దాఖలా ఆస్తి నందు ఆర్.సి.సి. మోల్డింగు మిద్దె మరియు రేకుల షెడ్డు వేసుకొని నా కక్షి కర్త యొక్క హక్కు అనుభవములో వున్నది. 10-10-2024వ తేదీన మార్పూరి శ్రీరాం గారి యిచ్చిన ప్రకటన యందు విషయములు మరియు షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి తప్పుడు విషయములతో ప్రకటన యిచ్చియున్నారు. మార్పూరి శ్రీరాం మరియు అతని తండ్రి మార్పూరి శ్రీనివాసులు గారికి బండమీదకమ్మపల్లి గ్రామం దాఖలా సర్వేనెం. 36 రు నందు ఎలాంటి హక్కు అనుభవము లేదు. షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి ఇంటి పన్నులు, కరెంటు బిల్లులు నా కక్షి కర్త అయిన కోనేటి సులోచన చెల్లించుచున్నది. మరియు నా కక్షి కర్త పేరు మునిసిపల్ రికార్డుల యందు నమోదు కాబడినది. షెడ్యూలు దాఖలా ఆస్తి నందు నా కక్షి కర్త అయిన కోనేటి సులోచనకు తప్ప ఇతరులకుఏలాంటి హక్కు అనుభవము లేదు. అని యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు : అన్నమయ్య జిల్లా, మదనపల్లి సబ్.డి., మదనపల్లి మండలం మదనపల్లి మునిసిపల్ ఏరియా బండమీదకమ్మపల్లి రెవెన్యూ గ్రామం వార్డు నెం.3, నీరుగట్టువారిపల్లి వద్ద గల సర్వేనెం.36/1 రు పైకి డోరు నెం.3-146-3-డి-9 రు, ఆర్.సి.సి. మోల్డింగు మిద్దె మరియు బిడువు జాగాకు చెక్కుబంది వివరము. తూర్పు : మద్దెమ్మ ఇల్లు, పడమర : తారు రోడ్డు (మదనపల్లి - కదిరి రోడ్డు), ఉత్తరము : మార్కెట్ యార్డు కాంపౌండు గోడ. దక్షిణము : మద్దిరెడ్డిగారి జాగా మరియు నాగమణి ఇల్లు. ఈ హద్దుల మధ్యలో గల తూర్పు పడమర ఉత్తర దిశన 199 అడుగులు లేక 60.655 మీటర్లు. తూర్పు పడమర దక్షిణ దిశన 192 అడుగులు లేక 58.521 మీటర్లు. ఉత్తర దక్షిణం తూర్పు దిశన 70 అడుగులు లేక 21.336 మీటర్లు. ఉత్తర దక్షిణం పడమర దిశన 123 అడుగులు లేక 37.490 మీటర్లు. ఈ కొలతలు గల 2096.19 చదరపు గజములు జాగా, ఇందులో నిర్మించి వుండు 2520 చదరపు అడుగుల ఆర్.సి.సి. మోల్డింగు మిద్దె మరియు 1200 చదరపు అడుగులు గల రేకులతో కప్పబడిన రూములు పూరా. ఇందులకు అమర్చిన తలుపులు, ద్వారబంధనములు, కిటికీలు, కరెంటు పరికరములు, కరెంటు మీటరు నెం. 5211300071347, 5211300071371, 5211300071288, 5211300071287, మరియు 5211300063087 వగైరా సహా పూరా.

కంచి మంజునాథ రెడ్డి, B.Com, B.L,
అడ్వకేట్, మదనపల్లి.







